UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242; Fax No: 27650366; email:aputf2000@yahoo.com

ప్రచురణార్థం | తేది. 11.12.2013

# హెల్త్‌కార్డ్స్ నమోదుకు సందేహాలపై ఆరోగ్యశ్రీ సిఇఓ వివరణ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) "ఉద్యోగుల ఆరోగ్య పథకం" తాత్కాలిక కార్డు నమోదుపై వస్తున్న పలు సందేహాలపై వివరణ యివ్వాలని ఆరోగ్యశ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.ధనుంజయ్ రెడ్డితో జరిపిన చర్చలపై సందేహాలకు వివరణ యిస్తూ లేఖ విడుదల చేశారని యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ.వెంకటేశ్వరరావులు తెలియజేశారు.

1. దంపతులిద్దరూ ఉద్యోగులు / పెన్షనర్లు ఐన పక్షంలో ఒక్కరే ఎన్రోలై ప్రీమియం చెల్లిస్తారు. రెండవ వారు ఎన్రోల్ ఐన వారికి ఆధారితులవుతారు. వారిలో ఎవరు ఎన్రోల్ చేసుకొని ప్రీమియం చెల్లిస్తున్నారో వారి తల్లి దండ్రులను మాత్రమే (వారిపై జీవనభృతికి ఆధారపడియున్న పక్షంలో) ఆధారితులుగా దరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నది.
2. ప్రభుత్వము ద్వారా అమలు చేయబడుతున్న పథకాలకింద (రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు, తెల్లరేషన్ కార్డు, వృద్ధాప్య పెన్షన్) లబ్ది పొందుతున్న వారిని ఆధారితులుగా చేర్చరాదు.
3. ఉద్యోగుల తల్లిదండ్రుల మైనరు పిల్లలను (అనగా ఉద్యోగి తమ్ముళ్ళు చెల్లెళ్ళు) ఆధారితులుగా చేర్చరాదు.
4. భార్యా భర్తలలో ఒకరు ఆర్‌టిసి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత భీమా ఉద్యోగిగా 'ఆరోగ్య సేవలు' పొందుచున్న పక్షంలో వారిని ఆధారితులుగా చేర్చరాదు. వారిని 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకంలో' చేర్చాల నుకుంటే వారు పై పథకాల పరిధి నుండి వైతొలగినట్లు లిఖిత పూర్వక హామీ పత్రం జత చేయాలి.
5. రాష్ట్రాలను ఎంచుకొనే సదుపాయాన్ని అప్లికేషన్‌లో పొందుపరచడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. ఇతర రాష్ట్రాలలో ఉన్న లబ్దిదారులు తామున్న రాష్ట్రాన్ని ఎంచుకొని తమ చిరునామా పొందుపరచుకోవచ్చును. ఒక వారం సమయంలో పై సదుపాయం కల్పించబడుతుంది.
6. ఉద్యోగులు / పెన్షనర్లు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించుకోవడానికి చివరి తేదీ ఏదీ లేదు. అందురు ఉద్యోగులు / పెన్షనర్లు నమోదయ్యేవరకు కొనసాగే ప్రక్రియ. అయితే తేది. 04.12.2013న పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి గారు తెలియజేసినట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్న వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ 2014 జనవరి 1 నుండి రద్దువుతుంది. మరియు ఉద్యోగుల / పెన్షనర్ల డిసెంబర్ నెల వేతనాలు / పింఛన్ల నుండి ప్రీమియం వసూళ్లు ప్రారంభమవుతాయి. కావున పదవిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు / పెన్షనర్లు తేది. 31.12. 2013లోగా ఎన్రోల్ అవడం శ్రేయస్కరం.
7. సందేహాల నివృత్తి కొరకు www.ehf.gov.in వెబ్‌సైట్‌లోని 'తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు' చూడడండి. అందులో మీరు అడగదలచిన విషయాలకు సంబంధించిన సమాచారం లేకుంటే, మీరు 104 సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చును.
8. ప్రస్తుతం అమలులో ఉన్న వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ 2014 జనవరి 1 నుండి రద్దవుతుంది. కావున ఉద్యోగులు, పెన్షనర్లు 31.12.2013లోగా ఎన్రోల్ చేసుకోవడం శ్రేయస్కరం.

# డిసెంబర్ జీతాలలో ప్రీమియం మినహాయించాలి జిఓ 331 విడుదల

ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రీమియం డిసెంబర్ జీతాలలో మినహాయించాలని ప్రభుత్వ ఉత్తర్వులు 331; తేది. 11.12.2013న ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎల్.ప్రేమచంద్రారెడ్డి విడుదల చేశారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ.వెంకటేశ్వరరావులు తెలియజేశారు. దీర్ఘకాలిక సెలవులో వున్న ఉద్యోగి నుండి లీవ్ సాలరీలో ప్రీమియం మినహాయించాలని, సస్పెన్షన్‌లో వున్న ఉద్యోగులైతే మొదటి వారంలో చలనా ద్వారా ప్రీమియం చెల్లించాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

(ఎ.నర్సిరెడ్డి)
అధ్యక్షులు

(ఐ.వెంకటేశ్వరరావు)
ప్రధానకార్యదర్శి